ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.10.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజల నమ్మకం, లక్షలాది పార్టీ కార్యకర్తల అంకితభావమే తనకు అతిపెద్ద బలమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. 10వ ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఈరోజు న్యూఢిల్లీలోని యశోభూమిలో ప్రారంభమవుతుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొననున్నారు.
3. ఆఫ్రికాతో భారత దేశ భాగస్వామ్యా న్ని రాబోయే తరాల కోసం నిర్మిస్తున్నామని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు.
4. భారత రిజర్వ్ బ్యాంక్ కీలక రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 5.50 శాతానికి చేర్చింది.

**PM - VIKSIT BHARAT SANKALP**

ప్రజల నమ్మకం , లక్షలాది పార్టీ కార్యకర్తల అంకితభావమే తనకు అతిపెద్ద బలమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప సభలో ప్రసంగిస్తూ ప్రధానమంత్రి... ఈ ఉదయం తాను శ్రీ వినాయక ఆలయాన్ని సందర్శించి , దేశం సుభిక్షంగా ఉండాలని, 140 కోట్ల మంది భారత పౌరుల జీవితాల్లో వెలుగులు నిండాలని ప్రార్థించినట్లు తెలిపారు. మరింత అంకితభావంతో, పగలు రాత్రి తేడా లేకుండా నిరంతరం ప్రజా సేవ చేసేందుకు అవసరమైన శక్తి సామర్థ్యాలను , ప్రసాదించాలని ఆ భగవంతుడిని

వేడుకున్నానని చెప్పారు. గడిచిన 25 ఏళ్లుగా ప్రజల విశ్వాసం, ఈ సుదీర్ఘ ప్రస్థానంలో తాను గడించిన అనుభవమే తన ఆస్తి అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

Byte ... నరేంద్రమోదీ

ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజా సేవనే తన జీవిత ఏకైక లక్ష్యంగా చేసుకున్నారని , దేశ సేవకు రాజకీయాలను ఒక సాధనంగా పరిగణించారని అన్నారు. దేశానికి నిరంతరాయంగా , అంకితభావంతో, అవిశ్రాంతంగా 25 ఏళ్ల సేవ పూర్తి చేసుకున్నందుకు ప్రధానమంత్రికి అభినందనలు తెలిపారు. పేదలు , యువత, రైతులు, మహిళలు కేంద్రంగా ప్రధానమంత్రి ప్రభుత్వ పథకాలను రూపొందించి , అమలు చేశారని చెప్పారు. గత 25 ఏళ్లుగా 140 కోట్ల మంది భారతీయుల జీవితాల్లోకి అభివృద్ధి , ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవాన్ని తీసుకురావడానికి ప్రధానమంత్రి అవిశ్రాంతంగా కృషి చేశారని నితిన్ నబీన్ అన్నారు.

Byte ... నితిన్ నబీన్

NSD

**VP/ RAJNATH-PM**

ప్రజా సేవలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ , రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి సాగించిన సుదీర్ఘ ప్రస్థానం సమ్మిళిత అభివృద్ధి దార్శనికతను ఒక శక్తివంతమైన ఉద్యమంగా మార్చిందని ఉపరాష్ట్రపతి కొనియాడారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే నినాదాలతోనే ఈ అద్భుత ప్రగతిని సాధించిందని పేర్కొన్నారు.

దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమానికై నరేంద్రమోదీ సాగిస్తున్న ఈ ప్రయాణం యావత్ దేశానికి ఆదర్శప్రాయమని రాజ్ నాథ్ సింగ్ కొనియాడారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన ఈ ప్రస్థానం , దేశ నిర్మాణం, సుపరిపాలన, ప్రజా సంక్షేమాలకు ప్రతీకగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు.

NSD

**PREZ HP VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హిమాచల్ ప్రదేశ్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. నిన్న బిలాస్‌పూర్‌కు చేరుకున్న రాష్ట్రపతి, ఎయిమ్స్ బిలాస్‌పూర్ మొదటి స్నాతకోత్సవానికి హాజరై, ప్రతిభావంతులైన విద్యార్థులకు పతకాలు , డిగ్రీలు ప్రదానం చేశారు. రాష్ట్రపతి ఈరోజు అటల్ టన్నెల్ రోహ్‌తాంగ్‌ను సందర్శిస్తారు. ఈ సొరంగం ఉత్తర, దక్షిణ ద్వారాలను సందర్శించి, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ అధికారుల నుండి ఈ చారిత్రాత్మక సొరంగం వివరాలు అడిగి తెలుసుకుంటారు. అనంతరం రాష్ట్రపతి మనాలిలోని ప్రసిద్ధ హిడింబా ఆలయంలో పూజలు చేస్తారు. రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా మనాలి , అటల్ టన్నెల్ రోహ్‌తాంగ్ , చుట్టుపక్కల ప్రాంతాలలో విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

NSD

**INDIA MOBILE CONGRESS**

10వ ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఈరోజు న్యూఢిల్లీలోని యశోభూమిలో ప్రారంభం కానుంది. టెలికమ్యూనికేషన్లు, డిజిటల్ కనెక్టివిటీ , సాంకేతిక ఆవిష్కరణల రంగాల్లో భారత్ సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ సదస్సును రూపొందించారు. సరిహద్దులు లేని విస్తరణ అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు అధికారికంగా ప్రారంభిస్తారు. గ్లోబల్ టెక్నాలజీ రంగంలో పరస్పర సహకారం , పెట్టుబడుల ఆకర్షణ, సరికొత్త జ్ఞాన మార్పిడికి ఈ వేదిక అత్యంత కీలకంగా మారనుంది. డిజిటల్ విప్లవంలో తదుపరి మైలురాళ్లను అధిగమించడమే లక్ష్యంగా పలు జాతీయ , అంతర్జాతీయ సంస్థలు ఇందులో భాగస్వామ్యం కానున్నాయి.

NSD

**JAISHANKAR - AFRICA**

ఆఫ్రికాతో భారత దేశ భాగస్వామ్యా న్ని రాబోయే తరాల కోసం నిర్మిస్తున్నామని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. అక్రాలోని ఘనా ఫారిన్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఒక సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ... దౌత్యం అనేది పోటీని ఘర్షణగా మారకుండా నిర్వహించాలని, ప్రయోజనాలలో తేడాలు ఉ న్నప్పటికీ సహకారాన్ని ప్రోత్సహించాలని

అన్నారు. ఆర్థిక వ్యవస్థ , మౌలిక సదుపాయాలు , డిజిటల్ టెక్నాలజీ , తయారీ రంగాలలో భారత్ సాధించిన పురోగతిని మంత్రి వివరించారు. భారత్ , ఆఫ్రికా తమ యువతను నైపుణ్యం, సాధికారత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరముందని పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ గొంతును బలోపేతం చేసేందుకు భారత్ కట్టుబడి ఉందని జైశంకర్ తెలిపారు.

NSD

**RBI MONETARY POLICY**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు , అంతర్జాతీయ మార్కెట్లో పెరుగుతున్న ముడిచమురు ధరల నేపథ్యంలో భారత రిజర్వ్ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను అదుపు చేయడమే లక్ష్యంగా ఈరోజు ద్విమాస ద్రవ్య పరపతి సమీక్షా సమావేశంలో పాలసీ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు RBI ప్రకటించింది. దీంతో ప్రస్తుతం 5.25 శాతంగా ఉన్న రెపో రేటు 5.50 శాతానికి చేరింది. దాదాపు మూడున్నర ఏళ్ల విరామం తర్వాత RBI వడ్డీ రేట్లను పెంచింది. ఇప్పటి వరకు కొనసాగించిన తటస్థ విధానాన్ని మార్చి, తన పాలసీ స్టాన్స్ ను క్రమబద్ధమైన కఠినతరం వైపు మళ్లించింది. ఆరుగురు సభ్యుల ద్రవ్య విధాన కమిటీ ఈ వడ్డీ రేట్ల పెంపునకు ఏకగ్రీవంగా ఓటు వేసింది. ఈ సందర్భంగా ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ..

బైట్ ... ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

NSD

**COTTON DAY - GIRIRAJ**

ఈరోజు ప్రపంచ పత్తి దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పత్తికి ఉన్న ఆర్థిక, సామాజిక, పర్యావరణ ప్రాముఖ్యతను తెలిపేందుకు ప్రతి యేటా అక్టోబర్ 7న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. కాటన్ ఫర్ గుడ్: వాణిజ్యం , పరివర్తన, భాగస్వామ్యంతో శ్రేయస్సు నిర్మాణం అనే ఇతివృత్తంతో ఏడాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఒక వీడియో సందేశంలో ఈ రంగానికి చెందిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. పొలాల్లో పత్తిని పండించే రైతులను ఈరోజు గౌరవిస్తుందని పేర్కొన్నారు.

NSD

**MANDHANA - WOMEN'S CRICKET**

భారత క్రికెట్ నియంత్రణ మండలి భారత మహిళల క్రికెట్ జట్టు కొత్త కెప్టెన్‌గా స్మృతి మంధానను నియమించింది. మూడు ఫార్మాట్లలోనూ కెప్టెన్సీ బాధ్యతల నుంచి సీనియర్ ప్లేయర్ హర్మన్‌ప్రీత్ కౌర్ తప్పుకోవడంతో BCCI ఈ కీలక ప్రకటన చేసింది. మంధాన గతంలో 18 T20Iలు, నాలుగు వన్డేలకు భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. అంతర్జాతీయ మ్యాచ్‌లతో పాటు దేశీయ టోర్నీల్లో, ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ మందాన తన అద్భుత నాయకత్వ లక్షణాలను నిరూపించుకున్నారు.

NSD

**NADDA JOSH INITIATIVE**

క్షయవ్యాధిపై పోరాటంలో భాగంగా , ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు , కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా రేపు న్యూఢిల్లీలో జోష్ బృందాలను ప్రారంభిస్తారు. టీబీ నివారణ చర్యలలో యువతను చురుకైన భాగస్వాములుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అవగాహన కల్పన , ప్రజల భాగస్వామ్యానికి తోడ్పడేందుకు వారికి ఒక నిర్దిష్ట వేదికను అందించడం దీని ఉద్దేశ్యం.

NSD

**EVE IMD WEATHER**

నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

**NSD**

**BISHAL DP-I 07/10/2006**

**PM - VIKSIT BHARAT SANKALP**

Prime Minister Narendra Modi has said that the trust of the people and the dedication of millions of party workers have been his greatest sources of strength. Addressing the Viksit Bharat Sankalp Sabha in New Delhi today, Mr Modi said, he visited Shri Vinayak Temple this morning and prayed for the country and its 140 crore citizens. Prime Minister said that he also prayed to the almighty to bless him with greater strength and

energy so that he could continue to work with dedication and serve the people day and night. He said that the people's trust accumulated over 25 years and the experience gained during this period are a great asset.

**(Byte - Narendra Modi)**

Speaking on the occasion, BJP National President, Nitin Nabin said that Prime Minister Modi has made public service the sole objective of his life and has treated politics as a means of serving the nation. He congratulated Prime Minister Modi on completing 25 years of continuous, dedicated and tireless service to the nation. Mr Nabin highlighted that Prime Minister has formulated and implemented government schemes keeping the poor, youth, farmers and women at the centre. He said that over the last 25 years, Prime Minister Modi has worked tirelessly to bring development, confidence and self-respect into the lives of 140 crore Indians. The BJP President further stated that, despite confronting major global challenges, Prime Minister Modi has continued to place the welfare of the poorest and the most marginalised sections of society at the forefront of his priorities. He also praised the government's initiatives aimed at empowering women, particularly the construction of toilets and the Ujjwala scheme, saying that such measures have enhanced women's safety, dignity and self-respect.

**(Byte - Nitin Nabin)**

**<><>DIPENDRA/1049**

**BISHAL DP-1 07.10.2026**

**COTTON DAY- GIRIRAJ**

Today is World Cotton Day. This day is celebrated annually on October 7 to highlight the global economic, social, and environmental importance of cotton. The theme for this year is Cotton for Good: Building Prosperity Through Trade, Transformation and Partnership. Sharing a video message, Union Textiles Minister Giriraj Singh extended greetings to everyone associated with this sector. He said that this day honors farmers who cultivate cotton in the fields, thereby enabling employment for workers across the entire value chain, whether in spinning mills, ginneries, textile manufacturing units, or garment factories. He informed that 60 lakh farmers in the country are engaged in cotton cultivation. He underlined that countless small enterprises are linked to the handloom industries that not only operate domestically but also export their products.

**Byte- Giriraj Singh**

**BISHAL DP-I 07/10/2006**
**NADDA - JOSH INITIATIVE**

To further strengthen community participation in India’s fight against tuberculosis (TB). Ministry of Health and Family Welfare will launch JOSH (Joint Squad for Health) Teams in New Delhi tomorrow. The initiative to be launched by Health and Family Welfare Minister J P Nadda seeks to enable young people to become active partners in the TB response, providing them with a defined platform to contribute to awareness generation, social mobilisation and community engagement. In the first phase, JOSH Teams will be rolled out across 55 districts in 11 States, with the objective of strengthening youth-led community mobilisation and taking the message of TB Mukt Bharat to the grassroots. Mr Nadda will lead the national launch of JOSH Teams in the presence of Youth Affairs and Sports Minister Dr. Mansukh Mandaviya. The event will bring together senior leadership and stakeholders from the participating Ministries, elected representatives, MY Bharat Volunteers, NCC Cadets and other stakeholders associated with India’s TB elimination efforts. In the first phase, the initiative will focus on strengthening engagement at the Block and community levels, taking the TB Mukt Bharat message beyond health facilities and closer to people and communities where they live, work and interact. JOSH Teams will support the dissemination of key messages on TB symptoms, prevention, timely diagnosis and completion of treatment.

<><><>DIPENDRA/0954

**BISHAL DP-1 07.10.2026**
**COTTON DAY- GIRIRAJ**

Today is World Cotton Day. This day is celebrated annually on October 7 to highlight the global economic, social, and environmental importance of cotton. The theme for this year is Cotton for Good: Building Prosperity Through Trade, Transformation and Partnership. Sharing a video message, Union Textiles Minister Giriraj Singh extended greetings to everyone associated with this sector. He said that this day honors farmers who cultivate cotton in the fields, thereby enabling employment for workers across the entire value chain, whether in spinning mills, ginneries, textile manufacturing units, or garment factories. He informed that 60 lakh

farmers in the country are engaged in cotton cultivation. He underlined that countless small enterprises are linked to the handloom industries that not only operate domestically but also export their products.

**Byte- Giriraj Singh**

**<><>AMAN/1058 HRS**

**BISHAL DP-II 07.10.2026**

**JAISHANKAR - AFRICA**

External Affairs Minister Dr. S. Jaishankar has said that India's partnership with Africa is being built not just for today, but for generations to come. Addressing a gathering at the Foreign Service Institute of Ghana in Accra, he said diplomacy must manage competition without allowing it to turn into confrontation and promote cooperation despite differences in interests.

Dr. Jaishankar highlighted India's progress in the economy, infrastructure, digital technology and manufacturing. He stressed the need for India and Africa to turn their young populations into skilled and empowered citizens. He also underlined the importance of resilient supply chains for fuel, food, fertiliser and finance, and reaffirmed India's commitment to strengthening the voice of the Global South.

Dr. Jaishankar said India's partnership with Africa covers trade, infrastructure, capacity building, humanitarian assistance and disaster relief, agriculture, health and clean energy. He also interacted with the Indian community and friends of India in Ghana. Later, he joined Ghanaian Foreign Minister Samuel Okudzeto Ablakwa and Education Minister Haruna Iddrisu in planting a Frangipani sapling under India's 'Ek Ped Maa Ke Naam' and Ghana's 'Tree for Life' initiatives.

**<><><>PUNEET/IANS/1123 HRS**

**BISHAL::KAVITA DP-I 07.10.2026**

**RBI-25 POINTS**

In line with expectations, the Reserve Bank of India (RBI) has raised the repo rate by 25 basis points to 5.50 per cent, marking the first increase in the benchmark rate since February 2023. The RBI had kept the repo rate unchanged at 5.25 per cent for the past four policy reviews after cutting it by a cumulative 125 basis points in 2025. The rate hike comes amid rising retail inflation and elevated crude oil prices. The six-member

Monetary Policy Committee has shifted its policy stance towards calibrated tightening.

<>**C. PRARTHNA/ MUMAI/ MAIL/ 1104**